17వ

# సూర్య

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం,13 జనవరి 2024 — 8పేజీలు

## పోస్టల్ బ్యాలెట్, ఆబ్సెంటీ ఓటర్ల

# ఓటింగ్ ప్రక్రియపై అవగాహన

- ఏఎల్ఎమ్‌టిలు శిక్షణ విధుల్లో అత్యంత బాధ్యత కలిగి ఉండాలి
- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పునశ్చరణ చేసుకోవాలి
- జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ మాధవీలత




**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగం సాధ్యమైనంత ఎక్కువగా సద్వినియోగం చేసుకునే దిశలో పోస్టల్ బ్యాలెట్, ఆబ్సెంటీ ఓటర్ల విషయం అత్యంత కీలకమైన పాత్ర పోషించాలని, ఆమేరకు సంబంధిత సిబ్బందికి ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలుపూర్తిగా అర్థం అయ్యేలా శిక్షణఇవ్వాల్సి ఉంటుందని కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏఎల్ఎమ్‌టి(అసెంబ్లీనియోజకవర్గమాస్టర్ ట్రైనర్)ల రెండవరోజు శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి కె.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్,

- తరువాయి 2లో..

## జనవరి 19న

# కులగణనకు శ్రీకారం

**- సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ రోజున ఒక మంచి కార్యక్రమం చేపట్టనున్నాం - మంత్రి వేణుగోపాల్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**

భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ రోజున రాష్ట్ర వ్యాప్తంగా కులగణన కార్యక్రమం ప్రారంభించటం జరుగుతుందని జిల్లాఇన్చార్జిమంత్రి బీసీ సంక్షేమం రాష్ట్రసమాచారపౌరసంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రివేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు .ఈసందర్భంగా జిల్లాఇంఛార్జి మంత్రి వేణుగోపాల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,అణగారిన వర్గాలఆశాజ్యోతి,భారతరత్న డాబి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తినాటికి,నేటికీ,ఎన్నటికీ దేశానికి, మానవాళికి దిక్సూచి అన్నారు. భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణ రోజైన జనవరి 19 నుంచి రాష్ట్ర వ్యాప్తంగాకులగణనకార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని మంత్రివేణుగోపాలకృష్ణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో జరిగే కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాన్నిప్రారంభించడంజరుగుతుందని అన్నారు. ఆ మహానేత స్ఫూర్తి తో వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ఎంతో మేలు చెయ్యడం జరుగుతోందని అన్నారు. అదే రోజున రాష్ట్రంలో సామాజిక న్యాయం మరింతగా ప్రజలకు చెరువ చేసేందుకు కులగణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నట్లు తెలియ చేశారు. ఈసమావేశంలోఆర్ఎంసిఅదనపు కమిష నర్ పిఎమ్.సత్యవేణి, ఎంపీడీఓలు డి.శ్రీనివాస రావు, కే.రత్న కుమారి పాల్గొన్నారు.

## కార్మిక చైతన్య యాత్ర బస్సును

# ప్రారంభించిన యనమల & రాజప్ప

**- వైసీపీ ప్రభుత్వంలో కార్మికులకు తీవ్ర అన్యాయం - కొండబాబు**






**కాకినాడ,మేజర్‌న్యూస్:**వైసీపీప్రభుత్వంలో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కార్మికులకు చేయూతనిచ్చి ఆదుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు పేర్కొన్నారు.రాష్ట్రంలో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసుకునివాటి పరిష్కారదిశగా కార్యాచరణ చేపట్టేందుకు రాష్ట్ర టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు టెక్కలి నుంచి కుప్పం వరకు తలపెట్టిన కార్మిక బస్సు చైతన్య యాత్ర కాకినాడకు విచ్చేసిన సందర్భంగా శుక్రవారం మెయిన్ రోడ్డు సూపర్ బజార్ నందు గొట్టుముక్కల రఘురామరాజు, కాకినాడ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబుకార్మిక పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప జెండా ఊపి కార్మిక చైతన్య యాత్రబస్సులు ప్రారంభింపచేశారు. ఈ సందర్భంగా గొట్టుముక్కల రఘు రామరాజు మరియు కొండబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో వివిధ వర్గాల కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై కార్మికులకు భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి విభాగం టెక్కలి నుంచి కుప్పం వరకు కార్మిక బస్సు చైతన్య యాత్ర 6రోజులుగా 25 నియోజకవర్గాల పరిధిలో తోటి కార్మిక నాయకుల మమేకమై యాత్ర కొనసాగించడం జరుగుతుందని, ఏడవ రోజు కాకినాడ

- తరువాయి 2లో..

## కలం గొంతు నొక్కుతున్న అధికారులు, రాజకీయ నాయకులు

- పిడిఎస్ రైస్‌పై కథనం ప్రచురించినందుకు ఆగ్రహం
- విలేకరులపై దాడి - పోలీసులకు ఫిర్యాదు చేసినా...లెక్కచేయని వైనం

**తొండంగి,మేజర్‌న్యూస్:**నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే విలేకరులపై దాడులుచేయడంపరిపాటిగా మారుతోంది. సమాజంలోచోటుచేసుకుంటున్న అక్రమాలపై స్పందిస్తున్న కలం గొంతును అధికారులు, రాజకీయ నాయకులు నొక్కేస్తున్నారు. అణచి వేతలకు గురిచేస్తున్నారు. విలేకరులపై చోటు చేసుకుంటున్న దాడుల విషయంలో పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా... తమనేం చేయలేరనే విధంగా లెక్క లేకుండా వ్యవహరిస్తుండటం గమనార్హం. కాకినాడజిల్లాతుని నియోజక వర్గం తొండంగి మండలం సీతారాంపురం గ్రామంలో

- తరువాయి 2లో..

## బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో

# ముందడుగు

- కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా
- వేడుకగా సామాజిక సమతా సంకల్పం
- పాల్గొన్న ఎమ్మెల్యే ద్వారంపూడి, ఎమ్మెల్సీ, కౌడ ఛైర్‌పర్సన్, కమిషనర్ నాగరసింహారావు
- అంబేద్కర్ విగ్రహానికి నివాళులు, మారథాన్, ప్రతిజ్ఞ



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికిఅందించినసేవలకు గుర్తింపుగా ప్రభుత్వం రూ.400 కోట్ల వ్యయంతో విజయవాడలో 125 అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేసిందని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా చెప్పారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ చేసిన సేవలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ ఈ నెల 18వ తేదీ వరకు ప్రభుత్వపరంగా పలు వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోస్థానిక ఇంద్ర పాలెం వంతెన వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు తదితరులు శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అక్కడకు వచ్చిన ఆర్‌పీలు, సీవోలు, మెప్మా సిబ్బంది, సచివాలయ

- తరువాయి 2లో..

## సీఎం సార్... నా అభ్యర్థిత్వాన్ని

# పునః పరిశీలించండి

-పార్టీ పెట్టినప్పటి నుండి మీ వెంటే ఉన్నా
-పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు



**పిఠాపురం,మేజర్‌న్యూస్:**సీఎంజగన్‌సార్...నా అభ్యర్థిత్వాన్ని పునః పరిశీలించండి అని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు విజ్ఞప్తి చేశారు.తనపుట్టినరోజు సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేశారు.నియోజకవర్గంనుండి అధికసంఖ్యలో నాయకులు,

- తరువాయి 2లో..

# పుట్టినరోజు నాడు ఎమ్మెల్యే దొరబాబు బల ప్రదర్శన



గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులు పెండెం దొరబాబు తన పుట్టినరోజును పురస్కరించుకొని భారీ బల ప్రదర్శన నిర్వహించారు. గొల్లప్రోలు పిఠాపురం జాతీయ రహదారుల సమీపంలో పెద్ద ఎత్తున జగన్ ఫోటో లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి వైయస్సార్ పార్టీ అభిమానులు కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి ఉలవకాయల నాగలావరాజు ఎంపీపీ భర్త అరిగెల రామన్న దొర ఇలా వివిధ కేడర్ కు సంబంధించిన నేతలు కార్యకర్తలు పిఠాపురం పార్టీ కార్యాలయం ప్రాంగణంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు పాల్గొన్న నేతలు కార్యకర్తలు ఎమ్మెల్యే పెండింగ్ దొరబాబు బల ప్రదర్శనకు సంఘీభావం తెలిపారు. గొల్లప్రోలు పట్నం నుండి వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భర్త మొగలి బాబ్జి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లి జన్మదిన వేడుకలు కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. పిఠాపురం నుండి గొల్లప్రోలు జాతీయ రహదారి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వైయస్సార్ పార్టీ కార్యకర్తలతో రద్దీగా రాకపోకలు సాగాయి. దీనిలో భాగంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటు చేసిన పసందైన విందులో వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దొరబాబు అశేష జనవాహిని మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు ఇలా ప్రసంగించారు. నియోజకవర్గ ప్రజలు నాపై చూపుతున్న అభిమానానికి ఆదరణకు జన్మజన్మల రుణపడి ఉంటానని పేర్కొన్నారు. అలాగే నా రాజకీయ భవిష్యత్తు మెజార్టీ ప్రజలు నిర్ణయంపై ఆధారపడి ఉందని ఎమ్మెల్యే వివరించారు.

# బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితోముందడుగు

మొదటిపేజి తరువాయి

ఉద్యోగులు, వలంటీర్లతో రాజ్యాంగానికి కట్టుబడి అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతామని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి కలెక్టరేట్ వరకు మారథాన్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సామాజిక సమతా సంకల్పంపేరుతోఅన్ని సచివాల యాల్లోను, ప్రభుత్వ కార్యాలయాలు వద్ద అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించడంతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు.కాకినాడ సిటీఎమ్మెల్యేద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడాలేని విధంగా 125 అడుగుల కాంస్య విగ్రహం ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటవుతోందన్నారు. అంబేద్కర్ ఆశయస్ఫూర్తికి అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం అంబేద్కర్ చూపిన బాటలో ఆయన ఆశయాలను అమలు చేస్తూ ఏర్పాటు చేస్తున్న కాంస్యవిగ్రహం,స్మృతివనం చిరస్థాయిగా నిలుస్తుం దన్నారు.కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కార్పొరేషన్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిం చడం, సంతకాలు సేకరణతోపాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, ఏసీపీ నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్, స్మార్ట్‌సిటీ ఎస్ఈ వెంకట్రావు, ఈఈ మాధవీ, ఏఈ నాగేశ్వరరావు, సూపర్‌బజార్‌డైరెక్టర్ రావూరి వెంకటేశ్వర రావు, పలువురుఆర్‌పీలు,సీవోలు పెద్దఎత్తున హాజరయ్యారు.

## సీఎం సార్..నా అభ్యర్థిత్వాన్ని పునః పరిశీలించండి

మొదటిపేజి తరువాయి

కార్యకర్తలు, అభిమానులు, అధికారులు పాల్గొని ఎమ్మెల్యే దొరబాబుకుపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు, నాయకుల మధ్య కేక్‌కట్ చేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మీడియాతో మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలే తన బలమని, రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు తానెప్పుడు రుణపడి ఉంటానని తెలిపారు. 2004లో తాను బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వైయస్సార్... నేను అడిగిన ప్రతి పని చేసి నియోజకవర్గ అభివృద్ధికిసహకరించారని,ఆ అభిమానంతో ఆయన తనయుడు స్థాపించిన వైస్సార్సీపీ పార్టీని జిల్లాలో స్థాపించినపుడు మొదట కండువా వేసుకున్నానని తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా తన వెంటే వున్నారని, వచ్చే ఎన్నికల్లో పోటీపై తన అభ్యర్థిత్వాన్ని పునః పరిశీలన చేయాలని సీఎం జగన్ మోహన్ రెడ్డిని కోరుకుంటున్నాని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పిఠాపురం నియోజకవర్గ ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.కాగా..ఎమ్మెల్యే దొరబాబు వ్యాఖ్యలు జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పుట్టినరోజు వేడుకల సందర్బంగా ఎమ్మెల్యే దొరబాబు పార్టీ మార్పుపై కీలక నిర్ణయం తీసుకుంటారన్న చర్చజోరుగా సాగింది.కానీ సీఎంజగన్‌పట్ల విధేయత చాటుతూ..తనఅభ్యర్థిత్వాన్ని పునఃపరిశీలన చేయాలని కోరడం ఆసక్తికరంగా మారింది.

## పిఠాపురం రూరల్ పోలీస్ వారి హెచ్చరిక

**-సంక్రాంతి పేరుతో అసాంఘిక కార్యకలాపాలు వద్దు**

**-పిఠాపురం రూరల్ ఎస్సై గుణ శేఖర్**

**పిఠాపురం,మేజర్‌న్యూస్:**సంక్రాంతిపేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని పిఠాపురం రూరల్ ఎస్సై గుణ శేఖర్ కోరారు. పోలీస్ వారి హెచ్చరిక అంటూ... ఆటో ద్వారా పిఠాపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సంక్రాతి పండుగను ప్రజలంతా సాంప్రదాయంగా జరుపుకోవాలని, పండుగ పేరుతో గ్రామాల్లో... గుండాట, పేకాట, కోడి పందాలు, అశ్లీల నృత్యాలు వంటివి చేపట్టినచో పోలీస్ వారు చట్టపరంగా తీసుకునే చర్యలకుబాధ్యులు అవుతారని హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్సై గుణ శేఖర్ ప్రజలకు పలు సూచనలు చేసారు.ఇల్లు వదిలి వెళ్లే వారు పోలీస్ వారుఅందించులాక్‌మానిటరింగ్‌సిస్టంయాప్‌ను వినియోగించుకోవాలని, బంగారు నగలు ధరించు మహిళలు జాగ్రత్త వహించాలని, వ్యక్తిగత వివరాలను వాట్సాప్, పేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా మాధ్యమాలలో పోస్ట్‌చేసిసైబర్‌మోసాలకు గురికావద్దని కోరారు.ప్రజలంతాపండుగను ంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## ఎస్ఆర్ఆర్‌లో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో స్థానిక శ్రీ శ్రీనివాసా విద్యా సంస్థలు, ఎస్‌కెఎం జూనియర్ కాలేజి, ఎస్ఆర్ఆర్ డిగ్రి కళాశాల యందు సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా శుక్రవారం జరిగాయి. ఈ సంబరాలలో కళాశాల విద్యార్థులు ముగ్గుల పోటీలు, సాంప్రదాయ క్రీడలు కబడ్డిలలో పాల్గొని, అనంతరం భోగి మంటలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్.చక్రవర్తి మరియు డైరెక్టర్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కుంచె వెంకటరమణమూర్తి,డైరెక్టర్లు వి.బాబూరావు, పి.యేసు బాబు, పి.మధుసూదనరావు, ఎం.చక్రంలు పాల్గొని మాట్లాడుతూ, హిందూ సాంప్రదాయంలో సంక్రాంతికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే ఇంట్లిపాది కుటుంబ సభ్యులతో సంక్రాంతి పండుగను జరుపుకోవడం ఎంతో విశేషమని, ఇది ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీ అని తెలిపారు. అనంతరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిబ్బంది రామకృష్ణ, రోకళ్ళ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్, ఆబ్సెంటీ ఓటర్ల ఓటింగ్ ప్రక్రియపై అవగాహన

మొదటిపేజి తరువాయి

సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లారెవెన్యూఅధికారిజి.నరసింహులు,ఈఆర్ఓలు, ఏఈఆర్‌వోలు, సంబంధిత నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఉదయం పోస్టల్ బ్యాలెట్ పై,మధ్యాహ్నంఐటి–సివిజిల్‌పైశిక్షణఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు ఎన్నికల విధులలో పాల్గొనే వ్యక్తులు, ఎలెక్టర్లు పోస్టల్ బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడానికి అర్హులని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగ ప్రక్రియలో క్యాబ్ (సి ఎ బి) 13 ఎ / బి/సి/డి ఫారాలుపై అవగాహన కల్పించాలన్నారు. డిక్లరేషన్ , పోస్టల్ బ్యాలెట్ పెట్టే కవర్లు,ఓటు హక్కు వేసే ప్రక్రియ పూర్తి చెయ్యడంలో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాల్సి ఉంటుందన్నారు. ఏ ఫారం పరిశీలన చేసే సక్రమంగా ఉంటే, బి ఫారం ఓపెన్ చెయ్యాలి, డిక్లరేషన్ చూడాలి, చివరిగా పోస్టల్ బ్యాలెట్ చూడాలి..మార్గదర్శకాలు పాటించని ఓటును పరిగణనలోకి తీసుకోవడం జరగదని, అందుకోసం పోస్టల్ బ్యాలెట్ పై పూర్తి స్థాయిలో అవగాహన అవసరం అన్నారు.

## కార్మిక చైతన్య యాత్ర బస్సును ప్రారంభించిన యనమల & రాజప్ప

మొదటిపేజి తరువాయి

నగరంలో శారదాదేవి గుడి వద్ద మరియు గ్లాస్ హౌస్ సెంటర్ల వద్ద భవన నిర్మాణ కార్మికులతో మమేకమైవారిసమస్యలను తెలుసుకో వడం జరిగిందని,రాష్ట్రంలోకోటి53లక్షల కార్మికులకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తుందని, జగన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన ధరలతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలుఆర్థికఇబ్బందులతో సతమతమవుతు న్నారని, గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రభుత్వం పేదవాడికి ఉచితంగా ఇసుక అందిస్తే, నేడు జగన్ రెడ్డి పేదవాడికి వచ్చింది ఇంకా అందించాల్సిన ఇసుకను కూడావ్యాపారంగా మంచుకొని దోచుకుంటు న్నాడని, అంగన్‌వాడీలు, మున్సిపల్, ఆశా వర్కర్లు, తమ సమస్యలపై సమ్మెలు నిరసనలు చేపడుతుంటే, జగన్ రెడ్డి ప్రభుత్వం వారిని ఆదుకోవాల్సింది పోయి వారిపై బెదిరింపులతో కేసులు బనాయించడం జరుగుతుందని, తమ సమస్యల పరిష్కారం నిమిత్తం ఆందోళనలు చేస్తున్న వారందరికీ తెలుగుదేశం పార్టీ అండగా నిలవడమే యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి కాకినాడ జిల్లా అధ్యక్షు కార్యదర్శిలు గదుల సాయిబాబా, తాతపూడి రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోగంటి లెనిన్‌బాబు, సబ్బతి పనేశ్వరరావు, నగర కమిటీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, టిఎన్‌టియుసి నగర అధ్యక్షులు గుజ్జు బాబు, పసుపులేటి వెంకటేశ్వరరావు, హెచ్ఎంఎస్ నాయకులు పెనుపోతు రాము, అంగాడి దుర్గారావు, కర్రీ సుబ్బారావు, ఓలేటి పాండురంగ, శేరు శ్రీనివాస్, బలగం పరుశురామ్, అన్నవరం, చెన్నంశెట్టి గోవిందరాజు, దాసరి శ్రీను, కర్రీ రాజారావు, దాసరి మణి, మల్లి, పులపకూర శ్రీనివాస్, పొంగా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## కలం గొంతు నొక్కుతున్న అధికారులు, రాజకీయ నాయకులు

మొదటిపేజి తరువాయి

పిడిఎస్ రైస్‌పై సూర్య పత్రికలో ప్రచురితమైన కథనానికి రైస్ కొలుగోలు దారులు, అధికారులు విలేకరులపై దాడి చేయడం జరిగింది. ఈ విషయమై స్థానిక సూర్య విలేకరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారు. సమాజంలో పలు రకాల వార్తలను ప్రజలకు సలహాలు సూచనలు నిజ నిర్ధార ణలు అందించే విలేఖరికే న్యాయం జరగలేదంటే సామాన్య ప్రజలగతి ఏమిటని జర్నలిస్ట్ సంఘాలు ఈ సంఘటనను వ్యతిరేకిస్తు న్నాయి. ఈ విషయంపై పై అధికారులతో చర్చించడానికి జర్నలిస్టు సంఘాలు అనుకూలంగా ఉన్నాయి.

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**– తహశీల్దార్ జితేంద్ర, ఎస్సై సురేష్**

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగ పేరుతో కోడిపందాలు, పేకాట, గుండాట, అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దాపురం తహశీల్దార్ వజ్రపు జితేంద్ర, ఎస్సై వెలుగుల సురేష్‌లు తెలిపారు. శుక్రవారం పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వజ్రపు జితేంద్ర ఆధ్వర్యంలో మండల స్థాయి కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముందుగా న్యాయస్థానం జూద క్రీడలు, కోడిపందాలను నిషేదిస్తూ స్పష్టమైన ఆదేశాలివ్వడంతో బ్యానర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ గ్రామాలలో వీఆర్వోలు, పంచాయతీ సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పశు సంవ ర్ధక శాఖ వైద్యులు డా.తోట నవీన్, మండల పరిషత్ సూపరిం టెండెంట్ సత్యనారాయణమూర్తి, ఆర్ఐ వెంకటేష్, సీనియర్ అసిస్టెం ట్ రమణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# కోటి సంతకాలకు అంగన్వాడీల పిలుపు

- ప్రారంభించిన చిరంజీవిని కుమారి
- వేతనం పెంచేవరకు పోరాడతాం... అంగన్వాడీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అంగన్వాడి డిమాండ్లపై ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణకు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడంతో కాకినాడ జిల్లా 24 గంటల రిలే నిరాహార దీక్షల శిబిరంలో సంతకాల కార్యక్రమాన్ని ఐడియల్ కాలేజ్ కరస్పాండెన్స్ చిరంజీవిని కుమారి మొదటి సంతకంచేసి ప్రారంభించి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యమం విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత మార్గంలో అంగన్వాడీలు చాలా పట్టుదలతో నెలరోజుల నుండి నిర్వహి స్తున్న ఉద్యమాన్ని కొనియాడారు. మీరు మహిళలు కాదు, మహాశక్తి వంతులని నిరూపిస్తూన్నారన్నారు. ఈ ఉద్యమం వర్గ పోరాటాలకు సారధ్యం వహిస్తుందని, భవిష్యత్తు ఉద్యమాలను ఎలా నిర్వహించాలో స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సదేహంలేదన్నారు. ధరల పెరుగుదలతో, చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్న సామాన్య ప్రజానీకమంతా అంగన్వాడీ పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. శుక్రవారం దీక్షా శిబిరానికి కాకినాడ రూరల్, అర్బన్ అంగన్వాడి ప్రాజెక్టు నాయకులు వీరమణి, సరోజిని, చామంతి, విజయ, సుధా, భవాని, సునీత, సుజాత, జోగమ్మ, వరలక్ష్మి, వ్యాపారమ్మ, రాధా, సునీత, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరానికి సమగ్రశిక్షా ఉద్యోగుల జేఏసీ నాయకులు మహాలక్ష్మి, రాజు, గంగాధర్, సత్యనాగమణి, కిరణ్, చంటిబాబు, ఐద్వా నాయకులు భవాని, చెక్క రమణి, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.ఎం.ఎం.ఆర్. ప్రసాద్, వర్మ, రిటైర్ అంగన్వాడీ టీచర్ వరహాలక్ష్మి ఆర్థిక సహాయం చేసి మద్దతు తెలియజేసారు.

# రాజవొమ్మంగిలో భోగిమంటలు మధ్య నృత్యం చేసిన అంగన్వాడీలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో అంగన్వాడీల బోగి మంటల మధ్య నృత్యం చేశారు.తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం 32వ రోజు కొనసాగింది.అంగన్వాడి డిమాండ్లపై ప్రజల మద్దతు కోరుతూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం దీక్ష శిబిరం వద్ద నిర్వహించారు. అంగన్వాడీలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో శుక్రవారం ప్రభుత్వం,నాయకులను చర్చలకు పిలిచిన నేపథ్యంలో చర్చలు ఫలించాలని కోరుతూ శుక్రవారం రాజవొమ్మంగిలో అంగన్వాడీలు భోగిమంటలు వేశారు,లయబద్ధంగా నృత్యాలు చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పి రామరాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి,డివైఎఫ్ఐ నాయకులు టి శ్రీను మాట్లాడుతూ,అంగన్వాడి ఉద్యమం విజయం సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు, రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత మార్గంలో అంగన్వాడీలు చాలా పట్టుదలతో నెలరోజుల నుండి నిర్వహిస్తున్న ఉద్యమాన్ని కొనియాడారు,మీరు మహిళలు కాదు, మహాశక్తివంతులని నిరూపిస్తున్నారన్నారు,ఈ ఉద్యమం వర్గ పోరాటాలకు సారధ్యం వహిస్తుందని, భవిష్యత్తు ఉద్యమాలను ఎలా నిర్వహించాలో స్ఫూర్తిగా నిలుస్తుందనడంలో సదేహంలేదన్నారు,ధరల పెరుగుదలతో,చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్న సామాన్య ప్రజానీకమంతా అంగన్వాడీ పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, రమణి,రమణ,సత్యవతి, సుందరమ్మ,మంగ,భవాని, రాధ,వీరలక్ష్మి,వీరయ్యమ్మ, రత్నం,పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు వున్నారు.

# ధాన్యం కొనుగోలులో ప్రైవేటు దళారుల రాజ్యం

- ఐకెపి కేంద్రాలు నామ మాత్రమే - బిజెపి



**చింతూరు, మేజర్ న్యూస్ :** విలీన మండలాలైన చింతూరు, విఆర్ పురం , కూనవరం, ఎటపాక మండలాల్లో వరి ధాన్యం కొనుగోలు చేయాల్సిన ఐకెపి కేంద్రాలు రైతులకు న్యాయం చేయకుండా, మద్దతు ధర పెట్టకపోవడంతో విలీన మండలాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, చింతూరు మండల కన్వీనర్ డి.వి.ఎస్. రమణారెడ్డి (చిట్టిబాబు) మండల కన్వీనర్ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఐకెపి కేంద్రాల్లో ద్వారా కొనుగోలు చేసిన ధాన్యానికి సరైన సమయంలో పేమెంట్లు చేయకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులు మద్దతు ధర కంటే తక్కువకు కోనుగోలు చేస్తూ తూనికలో కూడా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్న కాటాలను ప్రభుత్వం అధికారులు తనిఖీలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రైతుకు మద్దతు ధరలు సక్రమంగా ఐకెపి కొనుగోలు చేసిన ధాన్యానికి పేమెంట్లు ఎమ్మటే చేయాలని కోరారు. అలాగే గిరిజన రైతులకు గోనె సంచులు సీజన్ కంటే ముందుగానే సరఫరా చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ఐకెపి కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలని, ప్రైవేటు వ్యాపార స్తులు వ్యాపార కేంద్రాలను సీళ్లు వేసి కొనుగోలు చేయకుండా చూడాలని, గిరిజన, గిరిజనేతర రైతులకు సరైన మద్దతు ధరలు కల్పించి న్యాయం చేయాలని, ఈ విషయంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టం ముత్తయ్య, సవరం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** పి.గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అందజేశారు. ఈ మేరకు నలుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 3.5 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఎంపీడీవో భారతి, పి.గన్నవరం ఎంపీటీసీ దాసరి మౌనిక, నాగుల్లంక గ్రామ సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## సానా సతీష్ బాబు ఫౌండేషన్ సంక్రాంతి సంబరాలు

- పిఠాపురంలో మన ఊరు మహిళలు కార్యక్రమం
- ముగ్గుల పోటీలు.. ఆట పాటలు.. బహుమతులు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన మన ఊరు మహిళలు కార్యక్రమం ఆద్యంతం సందడిగా సాగింది. అందులో భాగంగా పిఠాపురం ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్. స్కూల్ గ్రౌండ్‌లో మహిళలకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలను శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను కనబరచి అందరిని ఆశ్చర్యపరిచారు. రంగు రంగుల ముగ్గులను అందంగా రూపుదిద్ది చూసినవారి కళ్లను కట్టేశారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతులను ప్రదానం చేశారు. ఈ సంబరాల్లో చక్రధరరావు, ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజబాబు ఆధ్వర్యంలో 81వ రోజు మహాసంకల్ప యాత్ర



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం, డి.రావులపాలెం గ్రామంలో అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో శుక్రవారం 81వ రోజు మహాసంకల్ప యాత్రను నిర్వహించారు. జనసేన టీడీపీ పొత్తులో భాగంగా టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డి.రావులపాలెం జన సైనికులు గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ స్థూపాన్ని రాజబాబు ఆవిష్కరించి అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆశయాలను ప్రజలకు వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో ప్రజా సంక్షేమం కరువైందని, అభివృద్ధి లేక ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ మోసపూరిత హామీలను ప్రజల అర్థం చేసుకుని నూతన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో తిక్కా శేషుబాబు, ఆకుల లక్ష్మణ్, తిక్కా వీరభద్రం, యాసకోను సాంబశివరావు, తిక్కా శ్రీరామమూర్తి, యాసకోను చంటి, గోళ్ళ కమల తదితరులు పాల్గొన్నారు.


## రామచంద్రపురం పురపాలక సంఘం

ఆర్.ఒ.సి. నెం: 38/2024-ఏ2 తేది. 11.01.2024

**బహిరంగ వేలం నోటీసు**

రామచంద్రపురం పురపాలక సంఘమునకు సంబంధించి 2024-2025 సంవత్సరమునకు అనగా ది.01.04.2024 నుండి 31.03.2025 వరకు రోజువారీ మార్కెట్, జంతు వధశాల ఫీజులు వసూలు చేసుకొను హక్కును ది.20.01.2024 ఉదయం గం.11.00 నుండి పురపాలక సంఘ కార్యాలయము వద్ద బహిరంగ వేలము నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొనేవారు గెజిట్ నోటిఫికేషన్ నెం.02/2024 నందలి నియమ నిబంధనలకు లోబడి వేలము నందు పాల్గొనవలెను మరియు షరతులకు లోబడి ఈ దిగువ తెల్పిన ధరావతు సొమ్ము చెల్లించి మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్టు 2024వ సంవత్సరములో ఇవ్వబడినవి దాఖలు చేసి పాటలో పాల్గొనవలెను.

| | డిపాజిట్ | సాల్వెన్సీ |
|---|---|---|
| మార్కెట్ | రూ.1,00,000/- | రూ.10,00,000/- |
| జంతువధశాల | రూ.10,000/- | రూ.2,00,000/- |

మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో రెవెన్యూ సెక్షన్ నుండి తెలుసుకొనవచ్చును.

కమీషనరు,
రామచంద్రపురం పురపాలక సంఘం

# సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీల ఆదేశాలను తక్షణం జారీ చేయాలి

**– పత్రికా సమావేశంలో జిల్లా జేఏసీ డిమాండ్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 20వ తేదీ నుండి జనవరి 11వ తేదీ వరకు 22 రోజులపాటు జరిగిన సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చర్చలలో అంగీకరించిన డిమాండ్ల ఆదేశాలను తక్షణం విడుదల చేయాలని, కచేరిపేట సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో జిల్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్లను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మీడియాకి వివరిస్తూ, హెచ్ఆర్ పాలసీ అమలకు ఎస్.ఎస్.ఎ అధికారులు, జిఎడి మరియు ఫైనాన్స్ అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి విధివిధానాలు రూపొందించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, మినిమం టైం స్కేల్ సమగ్రశిక్షా మరియు కెజిబివి ఉద్యోగులకు 0 నుండి 5, 5 నుండి 10, 10 నుండి 15 సీనియారిటీ ప్రాతిపదికన అమలుపై నిర్ణయించేందుకు, 2017 నుండి వేతనాలు పెరగని 7వేల మందికి సమగ్రశిక్షా ఉద్యోగిలకు 23% వేతనాలు పెంపుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని, పీఎఫ్ అమలుకు సానుకూలంగా ఉన్నట్లు తెలిపారన్నారు. పిటీఐలను ఓకేషనల్ టీచర్లుగా, సిఆర్ఎంటి, ఐఈఆర్పి, సైట్ ఇంజనీర్లకు డిజిగ్నేషన్ మార్చేందుకు, ఎంఐఎస్ కో ఆర్డినెటర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, మండల ఎకౌంటెంట్లకు ఈక్వలెంట్ కేడర్లను గుర్తించి భవిషత్ వేతన పెరుగుదలలో వర్తింపచేస్తామని, విద్యాశాఖలో రెగ్యులర్ ఉద్యోగాల నియామకాలకు సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెయిటేజ్ ఇచ్చేలాగున, కారుణ్య నియామకాలు చేపట్టి, అన్ని కేడర్లకు జాబ్ చార్టులు విడుదల చేస్తామని, రాబోయే పిఆర్సిలో అన్ని క్యాడర్లకు ఒకేసారి వేతనం పెంచుతామని, టర్మినెట్ చేసిన 130 మందిని విధుల్లోకి తీసుకుంటామని, సమ్మె చేసిన రోజులకు వేతనాలు చెల్లిస్తామని, పెండింగ్ నవంబర్, డిసెంబర్ వేతనాలను తక్షణం విడుదల చేస్తామని చర్చల్లో ఎస్పిడి మరియు విద్యాశాఖా మంత్రి బొత్సా సత్యన్నారాయణ అంగీకరించారని తెలిపారు. ఒక్క రూపాయి గాని, ఒక్కరోజు పనిదినం కోల్పోకుండా సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటం సంపూర్ణ విజయం సాధించిందని, ఈ పోరాటంలో పాల్గొన్న ప్రతి ఉద్యోగికి అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తక్షణం ఆదేశాలు, జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంజాబ్, ఒరిస్సా, హర్యానా రాష్ట్రాల వలె రెగ్యులరైజేషన్ కోసం సమగ్ర శిక్ష ఉద్యోగుల పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనాగమణి, జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంవి.సాయికిరణ్, ఎ.లోవరాజు, పివివి.మహాలక్ష్మి, ఎం.రాధాకృష్ణ, సహాయ కార్యదర్శులు కె.చంద్రశేఖర్, జి.నారాయణ, ఎంబి.సాల్మన్, జిల్లా కోశాధికారి పి.రాజు, కె.శ్రీనివాస్, ఎం.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. సమగ్రశిక్షా ఉద్యోగుల సమ్మె జయప్రదానికి సహకరించిన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు, మీడియా మిత్రులకు, పోలీసు డిపార్ట్మెంట్‌కు, సిఐటియు నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేసారు.

# కోడిపందాలను అరికట్టండి



**– జిల్లా పోలీసులకు బిజెపి వినతి**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి, ఎన్నికల సీజన్ దాదాపు కలిసి వస్తున్న నేపద్యంలో జిల్లాలో కోడిపందాలు విరివిగా జరిగే అవకాశం ఉందని, అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు అనే బేధం లేకుండా ఈ కోడిపందాల్లో పాల్గొనే అవకాశం ఉన్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్న నేపద్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బిజెపి హెచ్చరించింది. జీవహింస మిళితమై ఉన్న కోడిపందాలు చట్ట విరుద్ధమని, సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు గ్రామాల్లో ఎక్కువగా జరిగి కోట్లాది రూపాయలు చేతులు మారే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం వీటిని అరికట్టేందుకు నిఘా పెంచడంతోపాటు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఈ అటవీక ఆటను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎనిమిరెడ్డి మాలకొండయ్య జిల్లా ఉపాధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్ కోరారు. అవసరమనుకుంటే ఈ విషయంలో తాము జిల్లా కలెక్టర్ ని జిల్లా పోలీస్ సూపరిండెంట్ ను కూడా కలుస్తామని వారు అన్నారు. కింది స్థాయి పోలీస్ సిబ్బంది ఈ కోడిపందాలు నిర్వహించే వారితో కుమ్మక్కవ్వకుండా ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం వారిపై కూడా నిఘా ఉంచాలని బిజెపి నేతలు కోరారు. కోడిపందాలు జరిగిన ప్రతిసారి పోలీస్ యంత్రాంగం కొద్దిమంది చిన్నచిన్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటుందని, ఇది ఎంత మాత్రం ఆమోదయోగం కాదని బిజెపి నేతలు వారి అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# సాంప్రదాయంగా 'సంక్రాంతి' పండుగ జరుపుకోవాలి





**– 'హెచ్‌డిఎఫ్‌సి' ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** తెలుగువారి సంస్కృతి సాంప్రదా యాలు కాపాడుకొంటూ ప్రతీఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనం దంగా జరుపుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ కోరారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి ఆధ్వర్యంలో రంపచో డవరంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, ఏఎస్‌పి జగదీష్ అడహల్లి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారికి అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, ప్రజలంతా సంస్కృతి సాంప్రదాయాలతో పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే విధంగా అందరు కలిసికట్టుగా ఉండాలన్నారు. మూ డు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండు గలు ఉంటాయన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వివిధ ప్రాంతా ల్లో పనిచేసే వారంతా వారి స్వగ్రామాలకు, సొంత ఇళ్లకు చేరి పండుగ నాలుగు రోజులు ఆనందంగా గడపడం సాంప్రదాయంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఏఎస్పీ జగదీష్ అడహల్లి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ ఈ మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి పండుగ భక్తి శ్రద్ధలతో జరుపుకొని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఈ మూడు రోజుల పాటు జరిగే సంక్రాంతి ఎవరికి ఇబ్బంది లేకుండా పండుగ జరుపుకోవాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి సంకురు హేమరత్న మణి, రెండో బహుమతి పి.మాధురికి, మూడో బహుమతి కె.సునీతకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందజేయడం జరిగి ంది. అదే విధంగా వెలుగు ద్వారా ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసిన వస్తువుల ప్రదర్శన శిబిరాన్ని అధికారులు సందర్శించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు రంపచోడవరం బ్రాంచ్ మేనేజర్ తీగల మురళీ మోహన్ ఆధ్వర్యంలో జరిగిన హెచ్‌డిఎఫ్‌సి క్లస్టర్ హెడ్ సూర్య, టిఏఓ రాంబాబు, హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ రామచంద్రమూర్తి, జ్యోతి పాల్గొన్నారు.

# రూ.20 లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో 2 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం

**– శంకుస్థాపన చేసిన అమలాపురం ఎంపీ చింతా అనురాధ**



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలంలోని మొగళ్లమూరు మరియు అల్లవరం వీరన్నమెరకలో రూ.10 లక్షల చొప్పున ఎంపీ లాడ్స్ నిధులతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకు అమలాపురం పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ మంత్రి పినిపే విశ్వరూప్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్ర మంలో ఎమ్మెల్సీ బొమ్మిఇజ్రాయిల్,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం ప్రారంభం



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం తుర్పులంక గ్రామంలో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన రైతు భరోసా కేంద్రాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మరియు అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో రైతులకు చక్కటి వేధిక రైతు భరోసా కేంద్రం అన్నారు. రైతు భరోసా కేంద్ర ద్వారా గ్రామ స్థాయిలోనే నాణ్యతతో కూడిన ఎరువులు, విత్తనాలు, వివిధ పథకాలు మరియు సాంకేతిక పరమైన సలహాలు, సూచనలు అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి, స్థలదాత కడలి వెంకట దుర్గా సాయిరామ్ ప్రసాద్, సర్పంచులు కడలి గంగాచలం, నడింపల్లి వెంకట సత్యనారాయణ రాజు, వైస్.ఎమ్.పి.పి. ముత్యాల రామకృష్ణ, కోనుకు బాపూజి, పల్లి జేమ్స్, తహసీల్దార్ ఎన్.ఎస్.ఎస్. ప్రసాద్, వ్యవసాయ అధికారి ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎం.పి.డి.ఓ కృష్ణ మోహన్, పంచాయితీ కార్యదర్శి కె.వి.వి. సత్యనారాయణ, గ్రామ కమిటీ సభ్యులు కాశీ సత్యనారాయణ, గెద్దడ సింహాద్రిరావు, గ్రామ ఉద్యాన సహాయకురాలు మరియు రైతులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకలు

**– టీడీపీ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం**





**రామచంద్రపురం,మేజర్ న్యూస్ :** తెలుగువారి సంక్రాంతి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకలని రామచం ద్రపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గం చోడవరంలో సుబ్రహ్మణ్యం స్వగృహం నందు సంక్రాంతి ముందస్తు సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు భారీగా తరలి వచ్చి రంగవల్లులతో అక్కడ ఉన్న ప్రాంగణం అంతా పల్లె అందాలను తీసుకువచ్చారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహుమతి ప్రధానం చేశారు. సంక్రాంతి పండుగలలో మొదటి పండుగ అయిన భోగిని గుర్తు చేస్తూ భోగి మంటలు, గంగిరెద్దులు, డూడూ బసవన్నల సందడి, కోడి పందాలు, కోలాటాలు ఇలా అన్ని రకాల తెలుగు సాంప్రదాయాలతో సాంస్కృ తిక వైభవాన్ని కళ్ళముందుంచారు. రంగవల్లులలో మొదటి విజేత జవ్వాది రాజేశ్వరికి రూ.10,000; అనుసూరి భవాని రూ.5,000; టి.దేవి, సౌజన్యకు రూ.3,000 నగదు బహుమతులను అందజే శారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతీ మహిళకు చీర, స్వీట్ బాక్సను అందజేశారు. మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**–పిఠాపురం సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ త్రినాథరావు**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** సంక్రాతి పండుగను ప్రజలంతా సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని పిఠాపురం సీఐ జి. శ్రీనివాస్, తహసీల్దార్ పి. త్రినాథరావు అన్నారు. పట్టణ శివారులో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే అవకాశమున్న ప్రదేశాలను అధికారులు పరిశీలించారు. ప్రజలందరికి సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

- జాతీయ యువజన దినోత్సవం




**అనపర్తి,మేజర్‌న్యూస్ :** స్థానిక జిబిఆర్ కాలేజీ నందు స్వామి వివేకానంద గారి 161వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన యువజన దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడలకు సంబంధించి ఊందుర్తి రమేష్ 160 కిలోమీటర్లు ఆగకుండా పరిగెట్టడం స్థానిక ఎమ్మెల్యే చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 10 లక్షలు చెక్కులు రమేష్ కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడారత్న బిరుదుతో రమేష్ ను సత్కరించడం జరిగింది. జిబిఆర్ జూనియర్ కళాశాల అనపర్తి వారు స్వామి వివేకానంద 161వ జయంతిని పురస్కరించుకుని యువజన దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద భావజాలంపై వ్యాసరచన వక్తృత్వము క్విజ్ మరియు ఇతర ఆటల పోటీలను విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించడం జరిగింది అంతేగాక సమాజంలో వివిధ రంగాలకు సంబంధించి సేవలు అందించుచున్న సంస్థలు వ్యక్తులను దృష్టిలో ఉంచుకుని అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవలకు ఆ సంస్థ ప్రెసిడెంట్ పడాల సుబ్బారెడ్డి గారికి సేవ రత్నబిరుదుతో సత్కరించడం జరిగింది.

జి. బి.ఆర్ లో ఇంటర్ మరియు డిగ్రీ విద్యను అభ్యసించి అదే కళాశాలలో డిగ్రీ మరియు పీజీ కోర్సులకు ప్రిన్సిపల్ గా వ్యవహరిస్తున్న నల్లమిల్లి పెద్ద అబ్బాయి రెడ్డికి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి డాక్టర్ ఎటు వచ్చిన సందర్భంగా విద్యారత్న బిరుదు తో సత్కరించడం జరిగింది సమాజానికి అనేక రకాలుగా సేవలందించు స్టేట్ బెస్ట్ సిస్టెన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు పొందిన సందర్భంగా టీ చంద్రశేఖర్ రెడ్డి కి యువత స్ఫూర్తి ప్రదాత అవార్డుతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిబిఆర్ వాకర్స్ జిమ్ షటిల్ క్లబ్ విభాగాలకు చెందిన తేతల ఉపేందర్రెడ్డి, త్రినాధ రెడ్డి ,మేడపాటి చెల్లారెడ్డి,. ఎం దుర్గాప్రసాద్ లెఫ్ట్ శ్రీనివాసరెడ్డి పూర్వ ప్రిన్సిపల్ జగన్నాథ్ రెడ్డి గారు జిబిఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.ఆర్. ల్ .స్వామిస్టాఫ్, మహేంద్ర, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## ద్వారకానగర్‌లో 'భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ' యాత్ర



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో భవన నిర్మాణ కార్మికుల భవిష్యత్తుకు హామీ యాత్రా కార్యక్రమం శు క్రవారం తుమ్మలపల్లి సీతారాం ఆధ్వర్యంలో ద్వారకానగర్ ప్రాంతంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఉపాధి కోల్పోయి జీవితాలు అతలాకుతలం అయిపోతున్న వారిలో అతిపెద్ద సామాజిక వర్గం భవన నిర్మాణ కార్మికులేనన్నారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ వీరికోసం గట్టిగా పోరాటం చేయడంలో ముందున్నారన్నారు. ప్రకృతి వరంగా దొరికే ఇసుకకి నేడు రాష్ట్రంలో కొరత రావడం ఈ వై.సి.పి. ప్రభుత్వ వైఫల్యమే అనీ ఇది మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. పవన్ కళ్యాణ్ తమ పార్టీ మేనిఫెస్టోలో ఇల్లు కట్టుకునే ప్రతి పేదవానికీ అందుకు అవసరమయ్యే ఇసుకని ఉచితంగా ఇస్తామని ప్రకటించారనీ, వచ్చే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి మద్దతు ఇచ్చి ఉమ్మడి మేనిఫెస్టోలోని భవన నిర్మాణ రంగ కార్మికుల పథకాన్ని పొందేందుకు సుగమం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి సీతారాం, సాయం సాయి కుమార్, శెట్టి జోగిరాజు, కర్రి హరి, రాయి దుర్గరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 44వ డివిజన్‌లో 'సమాజానికి మీరే గౌరవం.. కావాలి మాకు మీ అనుభవం'

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో కాకినాడ సిటీలోని సీనియర్ సిటిజన్స్ ని గౌరవించుకుని వారి వారి అనుభవ పాఠాలతో సూచనలు కోరుతూ సమాజానికి మీరే గౌరవం కావాలి మాకు మీ అనుభవం కార్యక్రమం శుక్రవారం రావిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 44వ డివిజన్, మెహర్ నగర్లోని కనకమహాలక్ష్మి వీధి ప్రాంతంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ శ్రేణులు సీనియర్ సిటిజన్లను వారి ఇండ్లకు వెళ్ళి కలుసుకుని వారియొక్క క్షేమ సమాచారం తెలుసుకున్నారు. వారిని కలిసి వారు స్వతంత్రపోరాటం దగ్గరనుండీ నేటి ప్రస్తుత పరిస్థితులను వాతావరణాన్ని చూసారంటూ వారి అనుభవాన్ని జతచేస్తూ నేడు ప్రజల సంక్షేమంలోను, పాలనలోను తీసుకొనవలసిన ముఖ్యమైన నిర్ణయాలను మెరుగైన సూచనలతో జనసేన పార్టీని ముందుకు తీసుకువెళ్ళేందుకు తమ పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్‌కి లేఖ రూపంలో సూచించవలసినదిగా కోరుతూ వారికి పోస్టల్ కవరుని అందచేసి విజ్ఞప్తి చేసారు.

ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సీనియర్ సిటిజన్స్ అంటే అస్సలు గౌరవం గానీ, మర్యాద గానీ లేవనీ, పెన్షన్ 3 వేల రూపాయలు



చేస్తానని వాగ్దానం ఒక మోసం అని విమర్శించారు. ఆ ఇచ్చే పెన్షన్ కూడా నెల నెలా సమయానికి వేయట్లేదనీ ఈరకంగా సీనియర్ సిటిజన్స్‌ని నిర్లక్ష్యం చేయడం కేవలం పెన్షన్ తప్ప వారికంటూ వారి అనుభవానికీ వారి సేవలకీ ఎలాంటి గుర్తింపు ఇవ్వకపోవడాన్ని జనసేన పార్టీ ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కైలాశం వెంకట నారాయణ, వీర వెంకట సత్యన్నారాయణ మరియు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప దార్శనికుడు వివేకానందుడు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేనపార్టీ పి.ఎ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ శుక్రవారం వివేకానందుని జయంతి సందర్భంగా రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా వివేకానందుని చిత్రపటానికి పూలు అర్పించి ఆయనను స్మరించుకొనడం జరిగినది, పిదప ముత్తా శశిధర్ మాట్లాడుతూ వివేకానందుడు అనగానే యువతకు ప్రతినిధి అని స్ఫురిస్తారనీ, ఆనాడు స్వాతంత్ర్యం రాక ముందు అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మత సభలో ఆయన ప్రసంగానికి ప్రపంచం మొత్తం నీరాజనాలు పట్టిందనీ అంతటి పరిణతిని ప్రదర్శించిన మేధావి అన్నారు. మీరు మీ లక్ష్యాన్ని చేరుకునే వరకు మేల్కొని ఉండండి అనే నినాదాన్ని అందించిన గొప్ప దార్శనికుడు అనీ, ఆయన గురించి భావితరాలకు తెలియ చేయాలిసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముత్తా శశిధర్ గారి ఆదేశాల మేరకు 35వ డివిజన్ అధ్యక్షులు మనోహర్ మనోహర్లాల్ గుప్తా ఆధ్వర్యంలో వివేకానంద సర్కిల్ వద్ద స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, సిటీ ఉపాధ్యక్షులు ఆడబాల సత్యనారాయణ, జనసేన నాయకులు వాసిరెడ్డి సత్యకుమార్, ఆకుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, డాక్టర్ బాబు, తుమ్మలపల్లి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డిది చేతకాని పాలన, కక్షసాధింపు రాజకీయం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డిది చేతకాని పాలన ఒకవైపు అయితే, కక్షసాధింపు రాజకీయం ఇంకో వైపు అనీ వీటితో రాష్ట్రం మొత్తం అతలాకుతలం ఐపోయిందని జనసేన శ్రేణులు మండిపడ్డారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఎ.సి సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు 9 డివిజన్ అధ్యక్షులు టీవీవి సత్యనారాయణ ఆధ్వర్యంలో గుడారి గుంట ప్రాంతంలోను, జనసేన పార్టీ నాయకులు పెద్దిరెడ్డి ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో మాధవనగర్ ప్రాంతంలోను, వంశీ మరియు సూర్యనారాయణ ఆధ్వర్యంలో గుడారిగుంట ప్రాంతంలోను, సాయికుమార్ మరియు దుర్గరాజు ఆధ్వర్యంలో సంజయ్ నగర్ ప్రాంతంలో జనంలోకి జనసేన మరియు పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు అంటూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ శ్రేణులు ప్రజలకు మొదటిగా తమ నాయకులు పవన్ కళ్యాణ్ తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేస్తూ స్వీట్స్ అందచేసారు. ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా పాలన చేయడం ప్రభుత్వాల బాధ్యత అనీ అనాదిగా ఈ ధర్మాన్ని అనుసరించి పాలన జరిగేదనీ, కానీ నేడు ఈ వై.సి.పి. అధికారంలోకి రావడానికి ఈ జగన్మోహన్ రెడ్డి ముద్దులు పెడుతూ, నెత్తిమీద చేయి వేసి రాస్తే ప్రేమాభిమానలు అనుకుని ప్రజలు మురిసి పోయారనీ, తీరా అధికారాన్ని చేపట్టాకా చేస్తున్న పాలన చూసా కా అది భస్మాసుర హస్తమని అర్థమైందన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డిది చేతకాని పాలన ఒకవైపు అయితే, కక్షసాధింపు రాజకీయం ఇంకో వైపు అనీ వీటితో రాష్ట్రం మొత్తం అతలాకుతలం ఐపోయిందనీ, దండంపెట్టి ఇంటికి పంపేయాలిసిన రోజు వచ్చేసిందనీ, రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీల కూటమికి తమ మద్దతునిచ్చి ప్రజా పాలన నుతీసుకురావడానికితోడ్పడవలసినదిగా కోరుతూప్రచారంసాగించారు. ఈకార్యక్రమంలోజనసేననాయకులు,జనసైనికులు పాల్గొన్నారు.

## ఎస్సై వెంకటరమణకు పాత్రికేయులు సంఘీభావం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** ఏసీబీ దాడుల్లో పట్టుబడిన రావులపాలెం ఎస్సైవెంకటరమణ, కానిస్టేబుల్ ప్రసాద్ లకు ఆత్రేయపురం మండల ప్రెస్ క్లబ్ సంఘీభావం తెలిపింది. శుక్రవారం ఆత్రేయపురంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఎస్సై వెంకటరమణ, కానిస్టేబుల్ ప్రసాద్ ను కొందరు వ్యక్తిగత కక్షలతో, దురుద్దేశంతో ఏసీబీ ట్రాప్‌లో ఇరికించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. వారికి న్యాయం చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు. అలాగే ఆత్రేయపురం ఎస్ఐ బి.వై. కిరణ్ కుమార్ కు ఆత్రేయపురం మండల ప్రెస్ క్లబ్ సభ్యులు వినతి పత్రం అందించారు.

## ఫైలేరియా నిర్మూలనకు 504 మందికి రక్త పూతల సేకరణ

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఫైలేరియా నిర్మూలనకు 504 మందికి రక్త పూతలు సేకరించినట్లు రాజవొమ్మంగి పిహెచ్సి వైద్యాధికారి సుష్మ తెలిపారు. రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఫైలేరియా ముందస్తు నిర్మూలన లో భాగంగా స్థానిక వైద్యాధికారి సుష్మ ఆధ్వర్యంలో గురువారం రాత్రి 8:30 నుండి అర్ధరాత్రి ఒంటిగంట వరకు గ్రామంలో ఐదు బృందాలుగా పర్యటించి ఇంటింటికి వెళ్లి రక్త పూతలు సేకరించారు. కమ్మరిపేట, గాంధీ సెంటర్, విద్యానగర్, చీడి పల్లి వారి వీధి, ఎస్సీ పేట గ్రామాల్లో సేకరించారు. కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మావతి, సిహెచ్ ప్రసాద్, సోమరాజు రెడ్డి, రమాబాయి, లక్ష్మయ్య, దేవి, రామారావు, సంపత్, లక్ష్మణ్, తమ్మారావు, వెంకటలక్ష్మి, లక్ష్మయ్య, నాని బాబు, బాలమ్మ, మహేశ్వరి, సుజాత, కృష్ణ కుమారి, రత్నకుమారి, గంగాభవాని, సత్యవతి తదితరులు ఉన్నారు.

# సాంప్రదాయం ముసుగులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

- సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేయండి
- డిఎస్‌పి కె.లతాకుమారి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ రోజులలో హైకోర్టు ఉత్తర్వుల మేరకు సాంప్రదాయ క్రీడలు అనే పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, పెద్దాపురం డిఎస్‌పి కె.లతాకుమారి హెచ్చరించారు. అసాంఘీక కార్యకలాపాల నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం డిఎస్‌పి కె.లతాకుమారి స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు కోడిపందాలు, పేకాట, గుండాట నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని, అసాంఘీక కార్యకలాపాలలో పాల్గొన్న వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని వివరించారు. కోడిపందాలు, కోడికత్తుల తయారీదారులు, పేకాట నిర్వాహకులపై డివిజన్ స్థాయిలో ఇప్పటికే బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగిందని, వారిపై గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని వివరించారు. కోడిపందాలు, జూదం వాటి వాలన కొంతమంది సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశపడి, పందాలు కాసి, వారు ధనం నష్టపోతున్నారని, దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట వారి జీవన విధానం అస్తవ్యస్తం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడా కోడిపందాలు, జూదం నిర్వహించకుండా ఉండేందుకు సిఐలకు, ఎస్సైలకు పలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. అలాగే పేకాట, కోడిపందాలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘాతో పాటు, వీడియో తీయడం జరుగుతుందని, స్థలం, భూమి యజమానులపై కూడా కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే గంజాయి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, గంజాయి గురించి సమాచారం తెలియజేయాలని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని డిఎస్‌పి తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో కిర్లంపూడి మండలం, కృష్ణవరం టోల్ గేట్ వద్ద సిఐ, ఎస్సైల ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా పోలీస్ సిబ్బందిచే ఏర్పాటు చేయడం జరిగిందని డిఎస్‌పి తెలిపారు. కావున డివిజన్ పరిధిలోని ప్రజలు కుటుంబ సమేతంగా సంక్రాంతి పండుగను ఇంటి వద్ద జరుపుకుని ఆనందమయ జీవితం గడపాలని డిఎస్‌పి సూచించారు. 112, 181, 100, 08852-241231, సెల్ : 9440796508 లకు సమచారం తెలపాలని డిఎస్‌పి తెలిపారు.

## చింతూరు ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ నిర్వహించిన ఐటీడీఏ పిఓ



**చింతూరు,మేజర్ న్యూస్ :** చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కావూరి చైతన్య శుక్రవారం ఏరియా హాస్పిటల్‌ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. డాక్టర్స్, హాస్పిటల్ స్టాఫ్ ఎఫ్.ఆర్.ఎస్. అటెండన్స్ రిజిస్టర్స్ తనిఖీలు నిర్వహించారు. అలాగే హాస్పిటల్ యొక్క పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్, స్పెషల్ డాక్టర్స్ ఎంత మంది ఉన్నారనీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజుకి అవుట్ పేషంట్లు, ఇన్‌పేషెంట్లు ఎంత మంది వస్తున్నారనీ అడిగి తెలుసుకున్నారు. ఎక్స్-రేలు రోజుకి ఎన్ని తీస్తున్నారనీ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెస్ట్‌లు, ఫార్మసీ లేబ్ రూమ్, పి.ఎన్.సి. వార్డ్ ఎన్ఆర్సి, హాస్పిటల్‌అన్ని వార్డులను పరిశీలించి రికార్డ్స్ తనిఖీ చేశారు. హాస్పిటల్ వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య, ఏపీవో, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల దీక్షలో రంగవల్లులు..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** తమ న్యాయపరమైన డిమాండ్లు సాధన కోసం అంగనవాడివి చేస్తున్న దీక్ష 32వ రోజుకు చేరుకుంది. ఏలేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముందుదీక్ష శిబిరంలో అంగన్వాడి మహిళలు దీక్షతోపాటు, ఆట విడుపుగా రంగవల్లుల పోటీలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీల నాయకురాలు కాకరపల్లి సునీత మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడి ఎప్పటికీ ఐదు సంవత్సరములు కాలం కావస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తమగోడును వినిపించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మహిళలు తమ న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గత 32 రోజులుగా రోడ్లెక్కి నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం నుంచి స్పందన కరువైందని ఆమె ఆక్రోసం వ్యక్తం చేశారు. ప్రక రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇస్తున్న వేతనాలు ఇస్తామంటూ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించి దీనిపై ఏమాత్రం స్పందించడం లేదన్నారు. చాలీసాలని వేతనాలతో అంగనవాడి సెంటర్లను నిర్వహిస్తున్నామని, తమ ఆవేదన ప్రభుత్వానికి ఎన్ని మార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం కావడంతో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందని ఆమె అన్నారు. ఎప్పటికైనా ముఖ్యమంత్రి జగన్ స్పందించి మహిళల ఆగ్రహానికి గురికాకుండా తమ ఆలోచన విధానాన్ని మార్చుకుని అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# యర్రవరంలో వివేకానంద సేవాసమితి రక్తదానం..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం ఏలేశ్వరం వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ శైలజ,డాక్టర్ ఎవి రమణ, నాయకులు ఏపూరి శ్రీను చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి సేవా సంస్థ సభ్యులు డాక్టర్ల చేతులు మీదుగా శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ,ఏపూరి శ్రీను మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన పలువురు ప్రాణాలు కాపాడిన వాళ్ళు అవుతారని, ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం అలవాటుగా చేసుకోవాలని వారు సూచించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన వివేకానంద సేవసమితినిఈసందర్భంగా అభినందించారు. సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎవరికీ ఏ విధమైన అవసరం ఉన్న మా వివేకానంద సేవాసమితి సభ్యులు ఎప్పుడు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో రక్తం కావలసి వచ్చిన ఎవరైనా తమని సంప్రదిస్తే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ రక్తదాన శిబిరానికి వచ్చిన ప్రముఖ డాక్టర్లకు నాయకులకు రక్తదానం చేసి ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామనిఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు కుర్రా గోవింద్,సారా శీను,రామ శీను,సంస్థసభ్యులుమరియుడాక్టర్లురమేష్,ప్రసాద్,మధు, సౌజన్య,నవీన్, రాజేష్ లు పాల్గొన్నారు.

## నాణ్యతాప్రమాణాలు పాటించాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** తయారు చేసే వివిధ రకాల పచ్చళ్ళల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకరప్రసాద్ అన్నారు. శుక్రవారం మండలంలోని నార్కెడిమిల్లి గ్రామంలో సర్పంచ్ పాలా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పచ్చళ్ళ తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తయారు చేస్తున్న వివిధ పచ్చళ్ళ తయారీలో మిషనరి పద్ధతులు వినియోగం, మరియు ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా సబ్సిడీ, మిషన్స్ ఇప్పించుటపై తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి డి.శ్రీనివాస్, పరిపాలనాధికారి టి.వి.సురేంద్ర రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రోసెసింగ్ కో-ఆర్డింటర్ పుష్ప, డి.ఆర్.డి.ఏ. బి.అప్పల కొండ,కార్యదర్శి జి.శ్రీనివాసరావు,వెలుగు సిబ్బంది హాజరైనారు.

## నియోజకవర్గ పాస్టర్స్ & క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్

– గౌరవాధ్యక్షులుగా ' రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్ '



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గ పాస్టర్స్ & క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గౌరవాధ్యక్షులుగా రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్ (బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్వర్ణదేవాలయం నందు పెద్దాపురం నియోజకవర్గ పాస్టర్ & క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా డా.జార్జ్ శ్రీమంతుల, ఉపాధ్యక్షులుగా రెవ.కొండేపూడి రవిబాబు, సెక్రటరీగా డా.బ్రదర్ చాపల సతీష్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా రెవ.పి.జాన్ బాబు, ట్రెజరర్‌గా పి.ప్రసాదరావు, జాయింట్ ట్రెజరర్‌గా వి.సత్తిబాబు, అడ్వైజర్స్‌గా పాస్టర్ టి.అభిషేక్, రెవ.డా.వి.విజయ్‌కుమార్, డా.వి.నవహు, చీఫ్ అడ్వైజర్‌లుగా రెవ.డా.బిషప్ టి.బ్లెస్సింగ్, బిషన్ ఎం.ఎస్.గిద్యోను, రెవ.పి.తిమోతి, లీగల్ అడ్వైజర్‌లుగా రెవ.డా.డి.డి.గోల్డ్‌స్టోన్, ప్రొగ్రామ్ డైరెక్టర్లుగా బిషప్ ఎం.ఎ.జేమ్స్, కమిటీ సభ్యులుగా ప్రభుదాస్, సత్యకుమార్, పీటర్, వి.ఎన్.శేఖర్, పెద్దాపురం టౌన్ డైరెక్టర్ రెవ.విజయ్‌భాస్కర్, సామర్లకోట టౌన్ డైరెక్టర్ రెవ.ఎన్.శామ్యూల్ రాజ్, సామర్లకోట రూరల్ డైరెక్టర్ రెవ.ఎం.ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలోని 42 గ్రామాలకు గాను పట్టణ క్రైస్తవుల పక్షాన గ్రామానికి ఒక నాయకుడిని నియమించి, నియోజకవర్గంలో ఉన్న పాస్టర్‌లకు, క్రైస్తవులకు మేలు కలిగే రీతిలో ఈ నూతన కమిటి ముందుకు కొనసాగుతుందని, నూతన కమిటి గౌరవాధ్యక్షులు రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్ ప్రకటించారు. దీనికి ముందుగా రెవ.డా.జి.ఆర్. ఇమ్మానుయేల్ రాజ్ వారి యొక్క కుమారుడు పాస్టర్ జాన్ మోజెస్ దాస్ యొక్క పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గ పాస్టర్స్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. దీనిలో భాగంగా కేక్ కట్‌చేసి బర్త్‌డే గ్రీటింగ్స్ జాన్ మోజెస్ దాస్ కు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ స్వామి నాయుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి స్టేషన్ పరిధిలోని జడ్డంగి, వాతంగి, వోగి పాలెం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సీఐ స్వామి నాయుడు, ఎస్సై రఘునాథ రావులు పరిశీలించారు. త్రాగునీటి సదుపాయం,టాయిలెట్స్, దివ్యాంగుల కొరకు ర్యాంప్ ఏర్పాటు సక్రమంగా ఉన్నావా లేవా అని పరిశీలించడం జరిగింది. ఈ మేరకు నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు సిఐ స్వామి నాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు.

# గ్రామ దేవత సొమ్ములు భద్రమేనా..? -నల్లమిల్లి

**అనపర్తి, మేజర్‌న్యూస్ :** అనపర్తి గ్రామదేవత వీరులమ్మ తల్లికి సంక్రాంతి పండుగ మూడు రోజులు విశేషమైన పూజలు, సంబరాలు ఘనంగా నిర్వహిస్తారు. గ్రామదేవతకు కోట్లాది రూపాయలు నిల్వ ఉన్నట్లు ప్రజలు అనుకుంటున్నప్పటికీ ఆ సొమ్ము భద్రంగానే ఉందా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో నల్లమిల్లి మాట్లాడుతూ అనపర్తి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గ్రామ ఇలవేల్పుగా శ్రీ వీరుళ్ళమ్మ తల్లి పూజలు అందుకోవడం, సంక్రాంతికి ఉత్సవాలు జరగడం ఆనవాయితీగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో కొన్ని విషయాలపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వీటిపై ఆలయ కమిటీ వారికి అండదండగా ఉంటున్న శాసనసభ్యులు సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉందని నల్లమిల్లి అన్నారు. ఇటీవల కాలంలో వీరుళ్ళమ్మ తల్లికి సంబంధించిన నిధులు, విరాళాల విషయంలో కానీ, కమిటీ దగ్గర ఉన్న సొమ్ములు ఎక్కడ ఉన్నాయి? దాని మీద వచ్చే విరాళం ఎంత? ఎంత ఖర్చు చేశారు ? అని ప్రశ్నించారు. అదే విధంగా ఉత్సవాలు జరిగేటప్పుడు వస్తున్న ఆదాయం ఎంత అనే విషయాలపై విరాళం ఇచ్చిన దాతలకు కానీ, గ్రామస్తులకు గాని ఎవరికి ఎటువంటి సమాచారం లేని నేపథ్యంలో అనేక అనుమానాలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఆ సొమ్మును ఒక వ్యక్తి తక్కువ వడ్డీకి తీసుకుని ఎక్కువ వడ్డీకి తిప్పుకుంటూ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఈ అనుమానాలు నివృత్తి చేయవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ పై ఉందని అన్నారు. నాలుగు రోజులపాటు వీరుళ్ళమ్మ తల్లికి జరిగే ఉత్సవాలు వ్యవహారంపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా జాతర పురస్కరించుకొని రోడ్డు మీద స్టాల్స్ పెట్టుకునే చిన్న వ్యాపారుల వద్ద గత ఏడాది ఎనిమిది వందల రూపాయలు వసూలు చేశారని ఈ ఏడాది 1400 వరకు వసూలు చేయాలని చూస్తున్నారన్నారు, జైంట్ వీల్ పెట్టుకున్న వ్యక్తి వద్ద నుండి దాదాపు 24 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సమాచారం ఉందని తెలిపారు. అదే విధంగా ప్రధానంగా ఇందులో సాంకేతిక సమస్యలు ఉన్నాయని ప్రతి సంవత్సరం గ్రామ పంచాయతీ అనుమతి ఇస్తోందా? ఇస్తే ఎంటర్టైన్మెంట్ పన్ను రూపంలో ప్రభుత్వానికి కొంత సొమ్ము కట్టవలసి ఉంటుందని ప్రతి ఏడాది ఉత్సవ కమిటీ ఎంత పే చేయడం జరుగుతుందని ప్రశ్నించారు. పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలు హుకుంపేట, కొత్తపేటలో జాతర్లకు లక్షలాది రూపాయలు టాక్స్ కింద



చెల్లిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా ఇక్కడ పంచాయతీ అనుమతులు తీసుకుని నిర్వహించడం జరిగితే ఎంత చెల్లించారు పంచాయతీకి, మరి అనపర్తిలో ఫైర్ డిపార్ట్మెంట్, పంచాయతీ, ప్రభుత్వ అధికారులు పర్మిషన్ ఇచ్చారా లేదా? ఇవ్వకపోతే ఏ విధంగా నిర్వహిస్తారని ప్రశ్నించారు. వీరుళ్ళమ్మ తల్లి ఉత్సవాలకు ప్రతి ఏడాది కోట్ల రూపాయలు దాటి వస్తుందని ఈ సొమ్ము అంతా ఏమైందో చెప్పవలసిన బాధ్యత ఉత్సవ కమిటీ పై ఉందని అన్నారు. రాజకీయ ప్రయోజనాలకు, స్వప్రయోజనాలకు వాడుకుంటూ ఈ డబ్బు కూడా కైకర్యం చేస్తున్నట్టు తెలుస్తోందని ప్రజల అనుమానాలను నివృత్తి చేయవలసిన అవసరం ఆలయ కమిటీ వారికి ఉందని అన్నారు. వీరుళ్ళమ్మ జాతరకు వినోద%శీ% కోసం వస్తున్న ప్రజల నుండి కొట్లాది రూపాయలు వసూలు చేసి, అది ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారి చేతిలో తక్కువ వడ్డీకి పెట్టడం ఎంతవరకు సబబు అని ఇది పరోక్షంగా శాసనసభ్యులు దంపతులకు చేరడం ఎంతవరకు సమాజసమని ప్రశ్నించారు. పంచాయతీ, రెవిన్యూ, పోలీస్, జిల్లా పంచాయతీ, ఫైర్ డిపార్ట్మెంట్ కి సంబంధించి ఎవరెవరు అనుమతి ఇచ్చారు తెలపాలని, అనుమతి లేకుండా ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారా ? అని ప్రశ్నించారు. ఒకవేళ అనుమతి ఉంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తూ ఉండగా సంబంధిత అధికారులు నిమిత్త మాత్రులుగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నించారు. ఇటీవల దియేటర్లో సినిమా టికెట్ ధర పెంచుకోవాలంటే ప్రభుత్వం అనుమతి ఇస్తా ఉందే అటువంటిదే ఇక్కడ ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తుంటే అధికారులు చోద్యం చూస్తునారన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,తూర్పుగోదావరి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు దేవాదానాబాబు,రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీను, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి సూర్యప్రకాష్, తూర్పుగోదావరి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి సుబ్బారెడ్డి నాయకులు పాల్గోన్నారు.

# తాత్కాలిక స్ట్రాంగ్ రూం కోసం పరిధిలో న్యాక్ అదనపు భవనం పరిశీలన

– కలెక్టర్ మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి నియోజక వర్గ పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి పంపిణీ, ఈవిఎంలు, అనుబంధ యూనిట్స్ భద్రపరిచేందుకు ముందస్తు ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ , రూరల్ తహశీల్దార్ పి.చిన్నారావుతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న న్యాక్ అనుబంధ భవనాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత అధికారులకి సూచనలు చేస్తూ ప్రతి నియోజక వర్గ పరిధిలో పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామగ్రితో పాటు బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ లని భద్రపరచి పోలింగ్ తేదీకి ముందు రోజు ఆయా సామగ్రిని ఎన్నికల సిబ్బందికి అందచెయ్యల్సి ఉంటుందని అన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసిన తరువాత, జిల్లాకు చెందిన అన్ని నియోజక వర్గాల బ్యాలేట్ బాక్సులు , ఇతర ఓటింగ్ సామగ్రిని జిల్లా స్థాయి లో ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూం కి తరలించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఒక తాత్కాలిక స్ట్రాంగ్ రూం తో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసే క్రమంలో అనువైన భవనాలను గుర్తించి, ఎన్నికల కమిషన్ కు నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో తాత్కాలిక స్ట్రాంగ్ గుర్తించే ప్రక్రియను సంబంధిత నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు గుర్తించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.

# డోమెస్టిక్ సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్:** డోమెస్టిక్(గృహ)సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు అన్నారు. శుక్రవారం ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎ.సురేష్ బాబు ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం పట్టణములోని హొటల్స్ ఆకస్మి తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రాజమహేంద్రవరంలోని శ్రీరామ్ నగర్ లో గల హొటల్ దేవి టిఫిన్స్ సెంటర్ నందు డోమెస్టిక్ (గృహ) సిలిండర్లను వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుచున్న అన్న సమాచారం మేరకు తనిఖీ చేయగా సదరు హొటల్ నందు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లు గుర్తించటమైనదన్నారు. సదరు డోమెస్టిక్(గృహ) సిలిండర్లును వాణిజ్య ప్రయోజనం కొరకు ఉపయోగించుట కారణముగా రాజమహేంద్రవరం అర్బన్ వారు సదరు 05 డోమెస్టిక్ (గృహ) సిలిండర్లును స్వాధినపర్చుకొని హొటల్ దేవి టిఫిన్స ఓనర్ అయ్యిన ఎస్.సంతోష్ పై కేసు నమోదు చేయడం



జరిగిందన్నారు. ఈ సందర్భముగా ఇంచార్జ్ రీజనల్ విజిలెన్స్ &ఎన్ఫోర్స్మెంట్ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగములో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించియున్నారు. ఈ తనిఖిలలో కార్యాలయ సబ్-ఇన్స్పెక్టర్ జగన్నాథరెడ్డి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

# రఘురామ్‌కు అభినందనలు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఏ.పి.ఎస్.ఏ.డి.ఏ. వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడు కు రాష్ట్ర క్యాబినెట్ హొదా కల్పించినందుకు ఆయనను అభినందిస్తూ కోనసీమ ఆక్వా రైతు సంఘం హర్షం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా అమలాపురం ప్రెస్ క్లబ్‌లో సమావేశమైన ఆక్వా రైతులను ఉద్దేశించి మున్సిపల్ వైస్ చైర్మన్ నాని రాజు, రాష్ట్ర నాయకులు త్సవటపల్లి నాగభూషణం, యాళ్ల బ్రహ్మానందం మాట్లాడుతూ ఆక్వారంగానికి వడ్డీ రఘురాం అందిస్తున్న సేవలను కొనియాడారు. అక్వా రాష్ట్రా నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాళ్ల వెంకటానందం, గోడి సత్తిబాబు రాజు, మానే శ్రీను, కోటికలపూడి శివ, గోకరకొండ శివ, మొటూరి నాని, మొటూరిసూర్యకిరణ్ తదితరులు ఆక్వారంగా పరిస్థితులపై చర్చించారు.

# అన్న సంతర్పణకు వంట సామాగ్రి వితరణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గోవిందగిరి క్షేత్రంలో అన్న సంతర్పణ కార్యక్రమానికి వంట సామాగ్రిని భక్తులు అందజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ. పోలవరం గోవింద గిరి పై తిరుమల తిరుపతి దేవస్థానములు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం స్వామివారికి అభిషేక్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ వేద పండితులు సాయిరామశర్మ ఘనపాటి వేదం చెప్పగా అర్చకులు పార్థస్వామి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచార సేవా భక్త మండలి కో-ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి మాట్లాడుతూ స్థానిక భక్తులు గజ్జవరపు గంగరాజు అన్నదానం నిమిత్తం వంట సామాగ్రి అంతా తన సొంత నిధులతో సమకూర్చి ఆలయ అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. గోవిందగిరి క్షేత్రంలో అన్నదానం చేయాలనుకున్న భక్తులు ఆలయ అధికారులను సెల్ నెం.8331088688లో సంప్రదించాలని సూచించారు.

# మోడరన్‌లో సందడిగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



రామచంద్రపురం, మేజర్ న్యూస్ : సంక్రాంతి గ్రామ గ్రామాన్ని పలకరిస్తున్న వేళ మోడరన్ జూనియర్ కాలేజీ నందు శుక్రవారం సంక్రాంతి రంగవల్లుల పోటీ సందడిగా సాగింది. విద్యార్థినులు, మహిళామణులు ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని రంగు రంగుల రంగవల్లులు తీర్చిదిద్దడంతో మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణం అంతా శోభయామనంగా మారింది. ప్రముఖ శీతల పానీయం సంస్థ కోకో-కోల కోస్పాన్సర్ గా వ్యవహరించి, పాల్గొన్నవారికి మాజా సాఫ్ట్ డ్రింక్స్ పంపిణి చేశారు. స్థానిక వార్డ్ కౌన్సెలర్ పి.శ్వేతా మధు ఆత్మీయ అతిథిగా పాల్గొని ఈ పోటీలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మోడరన్ అధినేత లయిన్ జి.వి.రావు విజేతలుగా నిలిచిన ఐ.నాగ వర్ధిని, జి.ప్రసన్న, జి.మహాలక్ష్మి, ఎ.సరస్వతిలకు బహుమతులు అందజేసారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ రంగవల్లులు తీర్చిదిద్దడం అనాదిగా తెలుగు ప్రజల సంప్రదాయం అని, ఈ సంక్రాంతి ప్రజలందరికీ సుఖసంతోషాలు, భోగాభాగ్యములు ఇవ్వాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. మోడరన్ ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఛాంబర్ అఫ్ కామర్స్ వైస్ ప్రెసిడెంట్ కంచుమర్తి బాబురావు, పట్టణ ఫాన్ షాప్ యూనియన్ ప్రెసిడెంట్ పి.సూరిబాబు, సెక్రటరీ ఎస్.దుర్గాప్రసాద్, కోకో -కోలా సూపర్‌వైజర్ గణేష్, ఇంటర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, ఇంటర్ అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్. శ్రీనివాస్, మోడరన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు





తుని,మేజర్‌న్యూస్ : ఎస్వీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థినులంతా తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రాలంకరణతో సందడి చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సంబరాలను ప్రతిబింబిస్తూ వేసిన విద్యార్థినులు ముగ్గులు ఆకట్టుకున్నాయి. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు అందరూ కలిసి పిండి వంటలతో భోజనాలు చేశారు. భోగిమంటలు నడుమ ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారికి అతి ముఖ్యమైన పండుగ సంక్రాంతి అన్నారు. మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి, కనుమ, ముక్కనుమ పండుగలు ఉంటాయన్నారు. మన పండుగల గురించి నేటి తరానికి తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థినీ విద్యార్థులు చిన్న వయసు నుండే మన ఆచారాలను తెలుసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగకు నెల రోజుల ముందు నుండే హరిదాసుల కీర్తనలతో ప్రారంభమవుతుందని, స్త్రీలందరూ తమ వాకిళ్లను చక్కటి రంగవల్లులతో నింపి, గొబ్బెమ్మలను పెట్టి ఎంతో శ్రద్ధగా గోదాదేవిని పూజిస్తారని మరియు రైతులు తాము పండించిన పంట చేతికి రావడంతో ఎంతో ఆనందంగా ఈ పండుగను జరుపుకుంటారని, తమకు సహాయపడిన పశువులను పూజిస్తారని, ప్రజలందరూ ఎంతో ఆనందంగా రకరకాల పిండి వంటలను సిద్ధం చేసుకొని, బంధుమిత్రులతో కలసి చక్కగా జరుపుకుంటారన్నారు. విద్యార్థులందరికీ మన పండుగలు మరియు సంస్కృతి సాంప్రదాయాలు గూర్చి తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

విద్యార్థినులందరూ చదువుతోపాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొంటుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకొంటూ ప్రతీఒక్కరూ సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.పి.రాజు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా యువజన దినోత్సవం



అల్లవరం, మేజర్ న్యూస్ : ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో ఐఐసి మరియు ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రమౌళి వి.ఎస్.ఎ. మాట్లాడుతూ స్వామి వివేకానంద గురించి తెలియని వాళ్ళు భారతీయులు గాని విదేశీయులు గాని ఉండరని, ఆయన జీవితం మొత్తం సమాజ హితానికి అంకితం చేసిన సంఘసంస్కర్త మరియు తత్వవేత్తఅని, తన ప్రసంగాలతో యువకులలో ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని నింపి వారిని జాగృతం చేయుటయే కాక, మన జాతి సంస్కృతి సాంప్రదాయాల విశిష్టతను, ఔన్నత్యాన్ని చికాగో శిఖరాగ్ర సమావేశాలలో వెలుగెత్తి చాటిన మహా మేధావి అని కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీలలో బిటెక్ ప్రథమసంవత్సరవిద్యార్థినిలు జి.ప్రదీప,ఎ.సింధు,ఎ.లక్ష్మీ సాయివెన్నెల బహుమతులు అందుకున్నారు. ఈ సభకు కళాశాల డీన్ డా.టి.వి.జనార్ధన రావు, అన్ని శాఖాధిపతులు, ఐఐసి కోఆర్డినేటర్ డా.కె.బి.ఎస్.డి.శర్మ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎస్.టి.నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమ్మె వాగ్దానాలు జీవో రూపంలో తక్షణమే విడుదల చేయండి

- సమ్మెను విరమించామని మాట మారిస్తే సహించేది లేదు
- మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా



కాకినాడ,మేజర్‌న్యూస్:ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం చాణిక్య చంద్రగుప్త థియేటర్ ఎదురుగా పాత మున్సిపల్ కార్యాలయంలో కమిటీ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు అధ్యక్షతన మున్సిపల్ కార్మికుల సమ్మె సమీక్ష సమావేశంజరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిర్లకృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల మున్సిపల్ కార్మికుల డిమాండ్స్ కొంతవరకు పరిష్కారం అయ్యాయని, కనీస వేతనంరూ.21వేలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.75,000 ఇచ్చుటకు అంగీకరించారని, కొన్ని డిమాండ్స్‌కు హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మరల ఫిబ్రవరిలో సమ్మె చేపడతామని, సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడమైనదని, సమ్మె విరమించామని డిమాండ్స్ నెరవేర్చకపోతే సహించేది లేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రూ.15,000 జీతం ఉండేదని, హెల్త్ అలవెన్స్ రూ.6,000 ఇచ్చేవారని, రెండు కలపాలని ప్రధాన డిమాండ్‌గా ప్రభుత్వానికి తెలియజేయగా రెండూ కలిపి జీతం ఇచ్చుటకు ప్రభుత్వంఅంగీకరించిందని, పండగ జాతి సెలవులు అమలు చేస్తామని, పిఎఫ్ సమస్యలు పరిష్కరిస్తామని, ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ఐదు లక్షల నుండి ఏడు లక్షల రూపాయలు వరకు పెంచడానికి హామీ ఇచ్చారని ప్రసాద్ అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిల కు ఇచ్చే రాయితీల్లో బట్టలు, సబ్బులు, కొబ్బరి నూనె ఇస్తామన్నారని, డ్రైవర్లకు రూ.18,500 జీతం రూ.6,000 హెల్త్ అలవెన్స్, సీఎల్స్, అమలు చేస్తామని ప్రభుత్వం కార్మిక సంఘాలతో ఒప్పందం కుదరడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం సమ్మెలో చర్చల్లో ఇచ్చిన వాగ్దానాలు జీవో రూపంలో మంజూరు చేయాలని ప్రసాద్ అన్నారు. కొన్ని డిమాండ్స్ అమలు చేసిన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఈ వారం రోజులపాటు ఈ సమ్మెలో పాల్గొన్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘ సభ్యులందరికీ మరియు సమ్మెకు సహకరించిన సహకరించిన నగర ప్రజలకు, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, మీడియా మిత్రులకు, పోలీస్ వారికి అభినందనలు ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ, బొబ్బిలి సత్యనారాయణ, ఎల్లారావు, బంగారు రాజేష్, నక్క లక్ష్మణ్, జనపల్లి అప్పన్న, ములికి అప్పన్న, నైట్ సానిటేషన్ సత్యనారాయణ, ములికి సత్యనారాయణ, సుబ్బలక్ష్మి, చక్రి, నిమ్మకాయలు విక్కి, సుబ్బారావు తదితర కాకినాడ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి సభ్యులు అందజేత

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అందజేశారు. ఈ మేరకు నలుగురు లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3.5 లక్షల చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, ఎంపీడీవో భారతి, పి.గన్నవరం ఎంపీటీసీ దాసరి మౌనిక, నాగుల్లంక గ్రామ సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా స్థావరాలపై ఉక్కుపాదం మోపిన సెబ్ అధికారులు

- 605 లీటర్ల నాటు సారా స్వాధీనం, 5 ముద్దాయిలు గుర్తింపు, ఒక ముద్దాయి అరెస్ట్
- ప్రొహిబిషన్ యాక్టు క్రింద కాకినాడ నార్త్ సెబ్ స్టేషన్ నందు కేసు నమోదు



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ యస్.సతీష్ కుమార్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్, సెబ్, కాకినాడ జిల్లా వారి ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, డి.టి.ఎఫ్ కాకినాడ మరియు సిబ్బంది శుక్రవారం శ్రీనివాసనగర్, వాకలపూడి, కాకినాడ రూరల్ నందు దాబా ఇంట్లో నిల్వ ఉంచి కాకినాడ రూరల్ మరియు అర్బన్ పరిసర ప్రాంతాలలో అమ్మకాలకు సిద్ధం చేసుకున్న 605 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సదరు సారాను నిల్వ ఉంచిన కలిదిండి రామచంద్రరావు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, సదరు వ్యక్తికి నాటు సారాను సరఫరా చేసిన ఇద్దరు వ్యక్తులను, అలాగే సారాను రిటైల్‌గా అమ్మటానికి సహకరిస్తున్న మరొక ఇద్దరు వ్యక్తులను కలిపి మొత్తం 5 గురు ముద్దాయిలను ఈ కేసు నందు నింధితులుగా గుర్తించి, కాకినాడ నార్త్ సెబ్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన ముద్దాయినిరిమాండ్‌కు తరలించడమైనది. ఎస్.హెచ్‌వో,కాకినాడనార్త్ సెబ్ స్టేషన్ కె.రామమోహనరావు కేసును దర్యాప్తు చేయుచున్నారు. ఈ కేసు నందు చాకచక్యంగా,సమయస్ఫూర్తితో వ్యవహరించి భారీ మొత్తంలో నాటుసారాను పట్టుకోవడంలో కృషి చేసిన అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ సి.హెచ్.అజయ్ కుమార్ సింగ్, ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి.వెంకటేశ్వరరావు, ఎన్ఫోర్స్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ జె.విజయ్‌కుమార్, మరియు సిబ్బంది ఇ.ప్రసాద్, కె.నవీన్, జి.వెంకటరమణ లను జిల్లా ఎస్పీ యస్.సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## జాతీయ కర్లింగ్ ఛాంపియన్‌షిప్-2024లో 3వ స్థానంలో 'లక్ష్య' ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు



కాకినాడ, మేజర్‌న్యూస్ : నేషనల్ కర్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024లో ఈనెల 8వ తేదీన జమ్ము&కాశ్మీర్‌లో నిర్వహించిన పోటీలలో 'లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు నల్లమిల్లి శేషు, రిషిత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్‌ను రిప్రజెంట్ చేస్తూ జాతీయస్థాయిలో మిక్స్‌డ్ డబుల్స్‌లో 3వ స్థానం, కాంస్య పతకంను మరియు మిక్స్‌డ్ డబుల్స్‌లో బి.నాగేంద్రనాథ్ ఠాగూర్ 3వ స్థానంలో నిలిచి కాంస్య పతకం కైవసం చేసుకోవడం జరిగింది. ఈ కర్లింగ్ పోటీలో జాతీయ స్థాయి నుండి 17 రాష్ట్రాలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా డా॥ రక్ష్మీసలోజ, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ రెలిగర్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, ప్రెసిడెంట్ ఆఫ్ కర్లింగ్ విచ్చేసారు. విజేతలకు బహుమతులను అందజేసారు. ఈ సందర్భముగా డాక్టర్ సలోజ మాట్లాడుతూ -10 ఉష్ణోగ్రతలో 'లక్ష్య' విద్యార్థులు 3 స్థానం కైవసం చేసుకోవడం అనేది సామాన్యమైనది కాదని, దీనికి ఎంతో పట్టుదల, కృషి ఉంటేనే ఇది సాధ్యం అవుతుందని, 'లక్ష్య' విద్యార్థులను ఎంతగానో కొనియాడి, వారికి పతకాలను బహూకరించడం జరిగింది.

ఈ సందర్భముగా 'లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్' డైరెక్టర్ డా॥ సుగుణ రెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో 3వ స్థానాలను సాధించడం తమ విద్యార్థులకు ఇదిరెండోసారిఅని,గత సంవత్సరము కూడా తమ విద్యార్థులు జాతీయస్థాయిలో3వ స్థానం సంపాదించు కున్నారని, విద్యార్థులకు విద్యతోపాటు స్పోర్ట్స్‌కు ప్రధాన ప్రాధాన్యత లక్ష్య ఇస్తుందని తెలియజేస్తూ, విజేతలను, ప్రిన్సిపాల్ వందనా బొహరని, వైస్ ప్రిన్సిపాల్ హేమలతను అభినందించారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి 'లక్ష్య ఇంటర్నేషనల్' విద్యార్థుల అకడమిక్స్‌తోపాటు స్పోర్ట్స్ మరియు ఎక్స్‌ట్రా కర్రిక్యులర్ ఏక్టివిటీస్‌లో మంచి నైపుణ్యం కనబరచినందుకు 'లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్'ను జాతీయస్థాయిలో నిలబెట్టినందుకు విద్యార్థులను, ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందాన్ని అభినందించారు.